




దిన పత్రిక

# తొలి సమయం


వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 38 గురువారం 6-02-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


# ఢిల్లీలో ముగిసిన పోలింగ్

**- సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు**

**- క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు - ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సమా పలువురు ప్రముఖులు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమ తించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, ఢిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

## న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే

**అన్ని సర్వేల్లోనూ బిజెపికే మొగ్గు**

**ఎగ్జిట్ పోలస్ ప్రకటించిన ఆయా సంస్థలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది. కానీ చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, దక్కదని స్పష్టం చేసింది.

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

**కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు**

**కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు**

**దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి**



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామిని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు.

# హైబ్రీడ్ అన్న్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి**

**15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం**

**అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** రాష్ట్రంలో హైబ్రీడ్ అన్న్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మొయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ / బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

**- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్**

**- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి - రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..**



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

**పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ**

**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి5:** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.



# గుంజేడు సెక్షన్ అధికారి హాట్టి సింగ్ పై చర్యలు తీసుకోవాలి

## తుడుం దెబ్బ డిమాండ్



**తొలి సమయం కొత్తగూడ మండలం ఫిబ్రవరి 5**
గూడూరు అటవీ శాఖ రేంజ్ పరిధిలోని గుంజేడు సెక్షన్ అధికారిగా పని చేస్తున్న హాట్టి సింగ్ తన హొదాను అడ్డుపెట్టుకొని తన పరిధిలో గల అటవీ సంపదను కలప స్మగ్లర్లకు దోచిపెడుతూ అక్రమ సంపాదనే ధ్యేయంగా విలువైన టేకు చెట్లను అమ్మకానికి పెడుతున్నాడని ఇతనిపై తక్షణమే విచారణచేసి చర్యలు తీసుకోవాల ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఐ టి డి ఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అటవీ రక్షకునిగా పనిచేయాల్సిన అధికారి సెక్షన్ లో ఆదివాసీల ఆరాధ్య దైవం అయిన గుంజేడు ముసలమ్మ జాతర సైతం ఉండగా సుదూర ప్రాంతం నుంచి భక్తులు వస్తుంటారని జాతరకు వచ్చే భక్తుల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్న క్రమంలో గ్రామస్థులు పూజారులు కలసి వచ్చే భక్తుల పట్ల దురుసుగా మాట్లాడకండి అని సర్ది చెప్పడం కోసం ప్రయత్నం చేసిన వారిపట్ల కూడా చెప్పరాని బూతు పదాలను తన నోటికి వచ్చిన అసభ్య పద జాలంతో తిడుతుంటాడని రైతులు తమ పంటలకు నీటి సౌకర్యం కోసం వేసుకున్న బోరు బావులను సైతం కూల్చి వేస్తూ బోరు బావి వేసుకోవాలన్నా 10 వేల రూపాయలు ముట్టచెపితేనే వేసుకోవాలని లేకుంటే అమానవీయ చేష్టలకు పాల్పడుతాడు. ఈయన గారికి లంచం ముట్టచెప్పి అనేక రకాలుగా అటవీ సంపదను లోడుల కొద్ది దగ్గరుండి తరలిస్తూ దోపిడీ చేసే అవకాశం కల్పిస్తూ ఉంటాడని పలు విధాలుగా స్మగ్లర్ల ను ప్రోత్సాహించడంలో ఆరితేరిన అధికారి అని ఇతనిపై డి ఎఫ్ ఓ తక్షణమే విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకుంటూ సదరు లంచగొండు,స్మగ్లర్లకు కొమ్ము కాస్తూ అటవీ సంపద ను కొల్లగొట్టిన సెక్షన్ అధికారి పరిధిలో గల నరికి వేతకు గురైన విలువైన టేకును కూడ రికవరి చేయాలని లేని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో గూడూరు రేంజ్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో సంజీవ్,జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, అలెం జంపయ్య, సిద్దబోయిన జీవన్ లు పాల్గొన్నారు.

# డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

**నెల్లికుదురు కేజీబీవీ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**

**ఎప్పటికప్పుడు విద్యార్థుల మానసిక పరిస్థితిని గమనించాలి.**

**ప్రతినిత్యం పరిసరాల శానిటేషన్ నిర్వహించాలి**

**స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 5:**
బుధవారం నెల్లికుదురు మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం (కేజీవిబీ) వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులకు అనేక ఆదేశాలిచ్చారు ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ ఉండాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, మానసిక వికాస తరగతులను నిర్వహించాలని తెలిపారు. వసతి గృహంలోని పరిసరాలలో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు. మండల ప్రత్యేక



అధికారులు వారి సాధారణ పర్యటనలో భాగంగా అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలు, మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కేజీబీవీ ప్రిన్సిపల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుల తడకగా కాంగ్రెస్ కులగగణ : కొట్టి వెంకటేశ్వరరావు

**బీసీ, ఎస్సీ కుల జనాభాను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచారు**

**కొత్తగూడెం (తొలిసమయం ప్రతినిధి)**
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని దీన్ని బిఆర్ఎస్ పార్టీ తిరస్కరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణంకాలకు పొంతనలేదని ఈ



సర్వేను తాము తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. 2014లో నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5% శాతానికి పైగా జనాభా పెరిగినట్లు లెక్కలేసారని, బీసీ జనాభాను మాత్రం 5% శాతం తగ్గినట్లు లెక్క చూపారన్నారు, ఇది బీసీలను అణచి వేసి కుట్ర అని ఎదేవ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17 శాతంగా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు, అగ్రకులాలలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ సర్వే తెలుపలేదని, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 85 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని తెలిపారు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం తెచ్చుకున్నారని, ఏడు శాతం ఉన్న జనాభా కు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు కుట్రను గుర్తించాలన్నారు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

**అడిషనల్ డిసిపికి ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘాల నాయకులు**




**కరీంనగర్, ఫిబ్రవరి,5**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన అనుచిత వాఖ్యలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బుధవారం తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక నేతలు అడిషనల్ డీసీపీకి ఫిర్యాదు చేశారు. తమ ఫిర్యాదుపై డీసీపీ సానుకూలంగా స్పందించారని విచారణ చేపట్టి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సంఘం నాయకులు అనంతరం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎమ్మెల్సీగా రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటానని ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టిన నవీన్ ఇటీవల పలు బహిరంగ సభల్లో రెడ్లపట్ల అమర్యాద కర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు కులాల మధ్య వైషమ్యాలు పెంపొందించేవిగా ఉన్నాయన్నారు.ప్రజా ప్రతినిధిగా అన్ని వర్గాలను సమదృష్టితో చూడాల్సిన ఆయన రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవిలో కొనసాగే హక్కు లేదని, ఆయన రాజీనామా చేసి తిరిగి ప్రజా తీర్పుకోరాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పదవిని అడ్డుపెట్టుకొని రెడ్లపై మరోసారి ఇలాంటి వాఖ్యలు చేస్తే తెలంగాణలో ఎక్కడా తిరుగనివ్వబోమని హెచ్చరించారు. నవీన్ గత చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలిసిందేనని, నయా పైసాకు దిక్కులేని ఆయన ఈ రోజు వందల కోట్లు ఎలా సంపాదించాడో బయటకు వస్తాయన్నారు. తీన్మార్ మల్లన్న మాయలో పడి బిసిలు మోసపోవద్దని రెడ్డి సంఘాల నాయకులు సూచించారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ పై వెంటనే చర్యలు చేపట్టి, పదవి నుంచి బర్తరఫ్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. త్వరలో మండలి చైర్మన్ ను కలిసి ఎమ్మెల్సీపై ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రెడ్డి సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రేకులపెల్లి రవీందర్ రెడ్డి, ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దారం జగన్నాథ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు సామ బాల్ రెడ్డి, బేతి మహేందర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ప్రసన్న కుమార్ రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, సాగర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జలపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# దుబ్బ తండ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ బుచ్చయ్య

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 5**



తొర్రూరు మండలంలోని చెందిన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ బుచ్చయ్య ఈ మేరకు విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు తెలుసుకొని వారిని బ్లాక్ బోర్డ్ మీద రాపించి విద్యాబోధనపై ఏ విధమైన పట్టు ఉందని విద్యార్థులను అడిగి తెలుసు కొన్నాడు రానున్నర రోజులలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు

# మానకొండూర్ నియోజవర్గంలో... 114 మందికి రూ. 3.53 కోట్ల ఎల్వోసీలు

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**మానకొండూరు, ఫిబ్రవరి, 5**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించే ఎల్వోసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.వెన్నెముక సంబంధ సమస్యతో బాధపడుతున్న గట్టు దుద్దెనపల్లి గ్రామానికి చెందిన వి.శంకరవ్వ అనే మహిళకు నిమ్స్ లో ట్రాన్స్‌ఫోమినల్ లంబార్ ఇంటర్‌బాడీ ఫ్యూజన్ (టీఎల్ఐఎఫ్) శస్త్రచికిత్స చేయించుకోడానికి మంజూరైన రెండున్నర లక్షల రూపాయల ఎల్వోసీని ఆమె బంధువుకు బుధవారం హైదరాబాద్ లో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 114 మందికి రూ. 3,53,83,000 వరకు ఎల్వోసీలు ఇప్పించినట్టు తెలిపారు.అధునాతన వైద్యం, శస్త్రచికిత్సలు తప్పనిసరి అయినప్పుడు సంబంధితుల తరఫున సర్కార్ సాయం కోసం ముఖ్యమంత్రికి సిఫారసు చేయగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ మొత్తాలతో ఎల్వోసీలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. సిఫారసు చేసిన వారందరికీ సత్వరమే ఎల్వోసీలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎల్వోసీలు అందుకున్న వారు సదరు లేఖను నిమ్స్ డైరెక్టర్ కు అందించి వెంటనే చికిత్సలు పొందడమే కాకుండా అవసరమైన శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చన్నారు.ఇందుకు రోగులు నయాపైసా చెల్లించా ల్సిన అవసరం ఉండదని, ఆ బిల్లలను ప్రభుత్వమే చెల్లిస్తుందని కవ్వంపల్లి వివరించారు. బిల్లులు చెల్లించలేని నిరుపేదలకు ప్రభుత్వం ఎల్వోసీల రూపేణ అందించే సాయం వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు.

# పేదప్రజల సమగ్ర అభివృద్ధికి దోహదపడే బడ్జెట్

**పన్ను మినహాయింపు సంచలన నిర్ణయం**

**మోదీ, సీతారామన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**

**పెద్దపల్లి,ఫిబ్రవరి,05:**
కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల ప్రజల ఆమోదం పొందిందని భారతీయ జనతా పార్టీ మండల, పట్టణ శాఖల అధ్యక్షులు వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్ అన్నారు. అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ, నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు బుధవారం జెండాకూడలి వద్ద క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రూ.12లక్షల వరకు పన్ను మినహాయింపునివ్వడం సంచలనమైన నిర్ణమయమన్నారు. జిల్లాకో క్యాన్సర్ యూనిట్ ఏర్పాటు చేయడం పేదప్రజలకు నిజమైన వరమని అభిప్రాయపడ్డారు. లక్షల్లో ఖర్చయ్యే ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించే ఆలోచన చేయడం మోదీ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. పేదల బడ్జెట్ పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధ ప్రచారాలను పార్టీ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాం,త్ గుడ్ల సతీష్, కుక్క వంశీ, శ్రీధర్, పిట్టల వినయ్, సోడాబాబు, ఉమేష్, వేణు, గాధాసి సతీష్, పూదరి హరీష్, వీరేష్ గౌడ్, పోగుల రాజు, సత్యంగౌడ్, జాపతి శ్రీనివాస్, బోలవేన సురేందర్, అనాసి వంశీ, కుక్క ఆంజనేయులు, తోట ప్రశాంత్, రాజా, ఉదయ్ కిరణ్, సబ్బు మల్లయ్య, శివయ్య, చిందే శివసాయి, తోగారి రాకేష్, వంశీ, కుమార్, వినయ్ అజయ్, సదయ్య, శ్రీనివాస్, మల్లేష్, సాయికృష్ణ, సొల్లూరి మణికంఠ, శివ, సంజయ్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య కుంపట్లు...

**వారి సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందే..!**

**పోలాడి రామారావు**

**కరీంనగర్, ఫిబ్రవరి, 5**



రాజకీయ పబ్బం కోసం సమాజంలో కులాల మధ్య కుంపటి రాజేయడం ఎంఎల్ సి తీన్మార్ మల్లన్నకు పరిపాటిగా మారిందని ప్రజా సంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు ఆరోపించారు. ఓసీ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఆయన చేసిన వ్యాఖ్యలు కులాల మధ్య విష బీజాలు నాటేవిగా ఉన్నాయని విమర్శించారు. బాధ్యతా యుతమైన పదవిలో ఉన్న అధికార పార్టీ ఎంఎల్ సి తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు సమాజానికి పట్టిన చీడ పురుగు లాంటి వారని అన్నారు. ఇలాంటి వ్యక్తులు చట్ట సభల్లో ఉండటం ప్రమాదకరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కులాల, మతాల మధ్య కుంపట్లు పెట్టే ప్రజాప్రతినిధుల సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తీన్మార్ మల్లన్న తన తీరు మార్చుకొని ఓసీ సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను భేషరతుగా ఉపసంహరించుకోవాలన్నారు.

## చిరుమళ్ల మహాజాతరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల

# ఆర్థిక సహాయం ప్రశ్నార్ధకమేనా!

- ఆదివాసి ఆ 4గురు ప్రజాప్రతినిధుల పై పెరుగుతున్న ఆదివాసీ శ్రేణుల వ్యతిరేకత
- దాదాపు చిరుమళ్ల సమ్మక్క జాతర ఖర్చులు సుమారు 2కోట్లు
- ఈసారి ద్విగుణీకృతం చెందుతున్న జాతర, సుమారు 2లక్షల ఆదివాసీలు, 5రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారు
- సీతక్క ఆదేశాను సారంగా మంచినీరు, కరెంట్, ప్రాంగణం సర్వ సౌకర్యాలు సంసిద్ధం చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం పి ఓ ఐటిడిఏ





**తొలి సమయం ప్రధాన ప్రతినిధి**
**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 5:**

మంత్రి సీతక్క ఆదేశానుసారంగా చిరుమళ్ళ సమ్మక్క జాతరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఐదు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఒరిస్సా ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ల నుండి ఆదివాసీ 9 తెగలు రానున్నారని జాతర కమిటీ తెలియజేస్తోంది. గత 2023 లో నిర్వహించిన ఈ జాతరకు 50వేల భిన్న ఆదివాసి జనం జాతరకు వచ్చారు, 124 ఆదివాసీ ఇలవేల్పులు తో ఆదివాసీ భక్తులు వచ్చారని కమిటీ తెలియజేస్తోంది.కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ ఆదివాసి9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ దశదిశ నిర్దేశకత్వంలో జాతర ఆర్థిక స్థితిగతులు, గతం వర్తమానం భవిష్యత్తు జాతర విస్తృతిని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, మంత్రులకు, రాష్ట్రపతి గారికి, గవర్నర్ గారికి గత జాతర విశేషాల నివేదికలు ఇచ్చారు, ఆదివాసీ పిడికెడు కుటుంబాల సహాయంతో నడుస్తున్న చరిత్ర కలిగిన చిరుమల్ల సమ్మక్క జాతరకు ప్రభుత్వాలు బాధ్యతగా ఆర్థిక సహాయం చెయ్యాలని చందా వంశస్థులతో పాటు, భక్తులు, ఆధార్ సొసైటీ బుద్ధిజీవులు కోరుకుంటున్నారు. జాతర సమయం దగ్గర పడుతున్న కొద్ది, ఆదివాసీ రాజకీయ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యధోరణి పై సమస్త ఆదివాసీ తెగల్లో నైరాష్యం తో పాటు బలమైన వ్యతిరేకత కూడ వ్యక్తం అవుతోంది. మంత్రి సీతక్క, స్పందిస్తున్నప్పటికీ , ఆ నలుగురిలో కనీసం ప్రాధమిక స్పందన లేకపోవడంపై వారు ఆసక్తి కరమైన ఆరోపణల మూట గట్టుకుంటున్నారు. సీతక్క తో పాటు ఆ నలుగురు చారిత్రక మూలాలు కలిగిన కోయతురు వేల్పుల జాతర గురించి ముఖ్యమంత్రికి చెప్పకపోవడం వల్లనే చరిత్ర కలిగిన జాతరకు ఈ దుస్థితి వచ్చిందని, ఆదివాసీల పై జరుగుతున్న వివక్ష, అన్యాయాన్ని జాతి లో పుట్టిన ప్రతి ఒక్కరు బాధ్యతగా గమనించాలని జాతర కమిటీ పిలుపు నిచ్చింది.








## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 4**

దంతాలపల్లి మండలం దాట్ల మరియు బీరిశెట్టి గూడెం గ్రామాలలో లబ్ధిదారులకు ప్రభుత్వ విఫ్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఏఎంసి తోరూర్ వైస్ చైర్మన్ దంతాలపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ అందజేశారు. దాట్ల గ్రామంలో 1.మోటం రాజశేఖర్ తండ్రి అబ్బసాయిలు =32500 2. సంపెట శ్రీను తండ్రి మల్లయ్య =20500 3. తూము హరీష్ తండ్రి సత్తయ్య =34000 4. కొమ్మినేని వెంకటేశ్వర్లు అంతయ్య = 42500 బీరి శెట్టి గూడెం గ్రామంలో 1 మిడతపల్లి ఉప్పలయ్య తండ్రి పాపయ్య 20000. 2 మారగాని అనురాధ భర్త రామన్న 24000 పెద్ద ముప్పారం గ్రామంలో ఇరుగు దిండ్ల మౌనిక భర్త ప్రవీణ్ 35000 లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో %ూాజూ% చైర్మన్ సంపేట రాము గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్. కొమ్మినేని రవీందర్. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల పార్టీ నాయకులు తండ రాములు, మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న గ్రామ పార్టీల అధ్యక్షులు గుండాల అయిలయ్య ఉపాధ్యక్షులు వీరన్న. వెంకటనారాయణ. మద్రు శ్రీను, గణగాని రమేష్, రేసుమల్లయ్య, ఉప్పలయ్య గోపయ్య. యాకూబ్. యూత్ నాయకులు నవీన్. గణేష్. భాస్కర్. వంశీ.మహేష్. కోడి సూరి.సందీప్ మరియు లింగమూర్తి జెట్టి ఆజాద్ సురవేయిన వెంకన్న మిడతపల్లి సురేందర్ రామన్న మొగలగాని వెంకన్న వీరన్న గండి వీరన్న రూపురెడ్డి వెంకటరెడ్డి రవి నెలకుర్తి మల్లారెడ్డి సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సాంస్కృతిక సమ్మేళనంలో “ గుబాళించిన ఆదివాసి అడివమ్మ ఆడబిడ్డల గొంతుల సవ్వడి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 5:**

నిర్వహించిన సాంస్కృతిక సమ్మేళనంలో అడివమ్మ ఆదివాసీ ఆడబిడ్డల ఆట పాటలతో ఖమ్మం కేంద్రంలోని వెలుగు మట్ల ఫారెస్ట్ పార్క్ ఆదివాసీ సాంస్కృతిక పరిమళాల గుబాళింపు వేదిక సర్వత్రా ఆసక్తిని రేపింది. అడవి బిడ్డల ఆకుపచ్చని వస్త్ర అలంకరణ పచ్చని ప్రకృతిని ఆవిష్కరించింది. సభికులను మంత్ర ముగ్ధులను చేసింది. అసలు సిసలైన ఆదివాసీ, కోయ భాష రాగాలాపనతో చిట్టడవులు వాగులు వంకలు,కొండలు, సెలయేర్లు, పక్షుల శబ్దాలు, కళ్లెదుట కదిలినట్లుగా అనుభూతి కలిగించింది. ప్రకృతి పర్యావరణానికి ప్రతీకలుగా ఆదివాసీ కళాకారిణులు నిలిచారు. కోయపుణ్యం ధర్మప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ దశా దిశా నిర్దేశంలో జరిగిన ఈ కార్యక్రమానికి 3వందల ఆదివాసీ కుటుంబాలు సుమారు 15వందల మంది ఆదివాసీ ఉన్నత విద్యావంతులు పదవీ విరమణ చేసిన అత్యున్నత స్థాయి ఉద్యోగులు, సబ్ కలెక్టర్స్. ఆర్డీఓలు, జిల్లా అధికారులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



### ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి
## 9వ తరగతి బాలుడు మృతి



**తొర్రూరు తొలి సమయం ఫిబ్రవరి5**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో గత రెండు మూడు రోజుల నుండి మామూలు జలుబు జ్వరంతో బాధపడుతున్న సిద్ధార్థని చికిత్స నిమిత్తం తొర్రూరు పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్)కు తీసుకొని వచ్చిన తల్లి నాగరాణిఅయితే డాక్టర్ పరిశీలించి ఇంజక్షన్ ఇవ్వడంతో క్షణాలలో మృతి చెందిన బాలుడు బాలుడు శ్వాస ఆడక కళ్ళముందే మృతి చెందడం తట్టుకోలేక కన్నీటి పర్వమైన తల్లిదండ్రులు, బంధువులు

## బిజెపి జనగామ జిల్లా నూతన అధ్యక్షుని ఎన్నికైన సౌడ రమేష్

**పెద్ద వంగర మండల శాఖ తరపున సన్మానం**



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 5**

బిజెపి పెద్ద వంగర మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ ఈరోజు జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు నూతనంగా ఎన్నికైన సౌడ రమేష్ ను సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ రచ్చ కుమార్ సుంకరనేని కోటేశ్వరరావు జిల్లా కార్యదర్శి మేడిపల్లి సోమన్న జిల్లా అధికార ప్రతినిధి చందస్సు సృజన్ తోరూర్ రూరల్ అధ్యక్షులు గట్టు రాంబాబు కొడకండ్ల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ దేవరుప్పుల అధ్యక్షులు పెదగానే రాజు ధరవ శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కార్యకర్తకు ఐదు లక్షల సహకారం అందించిన రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 5**

దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన కార్యకర్త బత్తుల మహేందర్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్, డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కు తెలియజేసారు వారు వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు సీఎంఆర్ ఫండ్ ఇవ్వడం జరిగినది. అనంతరం మహేందర్ మాట్లాడుతూ కష్టాలలో ఉన్న నాకు ఆర్థిక సహాయం అందించినందుకు వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఇందుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండాల అవిలేయ, వీరన్న మద్రి శ్రీనివాసరావు, పొడిసెట్టి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరమైన సీఎం రిలీఫ్ ఫండ్

**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 5**



దంతాలపల్లి మండలంలో డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈరోజు కుమ్మరికుంట్ల గ్రామంలో 1.మంగి వీరభద్రయ్యతండ్రి పుల్లయ్య =18000 2.కొరుగు సోమయ్యతండ్రి లచ్చయ్య =42500 3.జుజ్జురి ముత్తి లింగమ్మ పిచ్చయ్య= 12500 4.జుజ్జురి సైదమ్మ ఉప్పలయ్య =21500 5.మద్దిరాల లక్ష్మణ్ తండ్రి సత్తయ్య 40000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల పార్టీ నాయకులు.మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న, గ్రామ పార్టీల అధ్యక్షులు ఏరుకొండ యాకన్న, ఏరుకొండ రమేష్. మురికి అనిల్. కారుపోతుల అనిల్. లక్ష్మణ్. సోమయ్య. సైదులు. ఏరుకోండ ఉప్పలయ్య ఉమేష్. దైథ ఉప్పలయ్య. గోపయ్య. పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలు

**- ఇండోనేసియాకు ఎంపికైన విద్యార్థులు - అభినందించిన బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని, ఫిబ్రవరి, 5**

మదురైలో జరిగిన 24వ స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో మన రాష్ట్రం నుండి 38 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో గోదావరిఖనికి చెందిన 8 మంది విద్యార్థులకు అవకాశం లభించింది. ఈ ఎనిమిది మంది విద్యార్థులు మెడల్స్ ను సాధించ ˘గా,అందులో ఇద్దరు విద్యార్థులు ఇండోనేసియా పోటీలకు ఎంపికయ్యారు అయ్యారు. మెడల్స్ తో గోదావరిఖని పట్టణానికి చేరుకున్న స్కేటింగ్ మాస్టర్ తోటపల్లి తరుణ్ కిషోర్, విద్యార్థులకు బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బుధవారం స్వాగతం పలికారు. విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి, తరుణ్ కిషోర్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతంలో స్కేటింగ్ ప్రాక్టీస్ కోసం సరైన ట్రాక్ లేకపోయినా కఠోరంగా శ్రమించిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభను చాటడమే కాకుండా, పాల్గొన్న వారందరూ మెడల్స్ సాధించి ఈ ప్రాంతానికి పేరు తెచ్చారన్నారు. ఇద్దరు విద్యార్థులు ఇండోనేసియా పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో పరిశ్రమలు ఉన్నా, క్రీడాకారులకు ప్రాధాన్యత, సరైన ప్రోత్సాహం లేకుండా పోయిందన్నారు. సరైన వసతులు కల్పించకపోవడం మూలంగా ప్రతిభ ఉన్నప్పటికీ చాలామంది క్రీడాకారులు రాణించలేకపోతున్నారని అన్నారు. ఎన్టీపిసి, ఆర్ఎఫ్సీఎల్, సింగరేణి, యాజమాన్యాలు ఇక్కడి క్రీడాకారులకు సరైన ప్రోత్సాహాన్ని ఇవ్వాలని, ఈ ప్రాంతంలో స్కేటింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే గెలుపు

**- పార్టీలో యువతకు పెద్దపీట**

**- రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోఅభివృద్ధి - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**






**కరీంనగర్, ఫిబ్రవరి, 5**

రాజకీయాల్లో యువతకు మంచి భవిష్యత్తు ఉందని, కాంగ్రెస్ పార్టీ యువతను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నదని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఈఎన్ గార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అద్భుతంగా ముందుకు సాగుతున్నదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం శుభ పరిణామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా నాలుగు ఉమ్మడి జిల్లాలలో పర్యటించిన సందర్భంలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటన్నిటిని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తేదిన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నవిషయాన్ని గుర్తు చేశారు.రాజకీయాలు చేయడానికి తాను ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని, నిరుద్యోగ యువతకు అండగా ఉండాలనే తపన తోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ప్రకటించగానే ఆయన గెలుపు ఖాయమైందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఆయనకు అత్యధిక మెజార్టీ వచ్చేలా యువజన కాంగ్రెస్ కృషి చేస్తుందని వెల్లడించారు. రానున్న 20 రోజులు అత్యంత ముఖ్యమైనవని,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కొకరు 2వందల ఓట్లు వేయించే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపులో యువజన కాంగ్రెస్ పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు.ఈ కార్యక్రమంలో పడాల రాహుల్,అవినాష్ గౌడ్, వెంకటేష్, ముత్యం శంకర్,ఫహద్, బీరం రాజేష్, గుర్రం వాసు, మునిగంటి అనిల్, , బండి కిషన్ రెడ్డి, ఆంక్షారెడ్డి, వినూత్నరెడ్డి ,జెరిపోతుల వాసు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే డబ్ల్యూజేఐ లక్ష్యం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్**




**మేడిపల్లి, ఫిబ్రవరి,5**

క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వారి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా పని చేస్తుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో జరిగిన డబ్ల్యూజెఐ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆవిర్భవించి 17 రాష్ట్రాల్లో విస్తృత సేవలు అందిస్తున్న డబ్ల్యూజేఐ జర్నలిస్టుల ఆదరణ పొందుతూ తెలంగాణలోనూ వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న డబ్ల్యుజేఐ త్వరలోనే మీడియా రంగంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని అన్నారు. సమాజాన్ని ఎంతో ప్రభావితం చేసే జర్నలిస్టులు క్రమశిక్షణతో మెలుగుతూ,తమ గుర్తింపు ను కాపాడుకోవాలని సూచించారు. డబ్ల్యూజేఐలో ఉన్న ప్రతి సభ్యుడు ఐక్యతతో పనిచేయడం ద్వారానే హక్కుల సాధనకు మార్గం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర నాయకత్వం సైతం సభ్యులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు,వారి సంక్షేమం పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను వివరించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మేడిపల్లి మండల అడహాక్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో తొలుత మేడిపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మండల అధ్యక్షుడిగా కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీనివాస్ లకు బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా చంద్ర శేఖర్, సురేష్ చౌదరి, సంయుక్త కార్యదర్శిగా నందీశ్వర్,కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా శంకరాచారి,ప్రవీణ్,నరేందర్, కిరణ్ నాయక్, ఎంఎస్ జార్జ్, ప్రకాష్, రత్నకుమార్,దీపక్, కృష్ణ, ఎల్లేష్ లను ఎంపిక చేశారు.

## కేంద్ర వ్యతిరేక విధానాలపై
# నల్లబ్యాడ్జీలతో నిరసన



**గోదావరిఖని, ఫిబ్రవరి,5**

కేంద్రలోని బిజెపి ప్రభుత్వ కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులోభాగంగా, బుధవారం ఎన్టీపిసి గేటు వద్ద కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ధారించి అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలని, ఇన్సూరెన్స్ రంగంలోని ఎఫ్డిఐ లను 100% రద్దు చేయాలని,ఎన్టీపిసి యాజమాన్యంతో 2018, 2022లో చేసుకున్న ఒప్పందాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ కార్మికులకు ప్రమోషన్, ఐటిఐ చేసిన కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు పరచాలని,మెడికల్ టెస్టులు అలాగే 60 సంవత్సరాల పేరిట కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే విధానాన్ని మానుకోవాలని కోరారు. కాంటాక్ట్ కార్మికులకు ఆరు నెలల గెట్ పాస్ లను పోలీస్ వెరిఫికేషన్ లేకుండా పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాంసాని శంకర్,దండ రాఘవరెడ్డి, ఐఎన్టీయసి నాయకుడు భూమల్ల చందర్, ఐఎఫ్టీటియు నేత నాగభూషణం, టిఆర్ఎస్ నేత ఇజ్జగిరి భూమయ్య, జిఏసిడబ్ల్యూ నేత రాధారపు రాజ మల్లయ్య, టీఎన్టీయూసీ నేత ఆలేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఫామ్ అందుకున్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి



**కరీంనగర్, ఫిబ్రవరి, 5**

కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి పార్టీ బుధవారం బీఫామ్ అందజేసింది. హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆయనకు బి ఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు.

## డిపో మేనేజర్‌కు సజ్జనార్ సన్మానం



**జగిత్యాల, ఫిబ్రవరి, 5**

ఆర్టీసీ బస్ స్టేషన్ లో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన మహిళా ప్రయాణికురాలి పరిస్థితిని గమనించి సత్వరం సిపిఆర్ చేసి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన డిపో మేనేజర్ సునీతను ఎండి సజ్జనార్ అభినందించారు. జగిత్యాల కొత్త బస్టాండ్‌లో ఇటీవల మహిళా ప్రయాణికురాలు గుండెపోటుతో బాధపడుతున్న విషయాన్ని గమనించిన డీఎం సునీత ఆమెకు ప్రాథమికంగా సిపిఆర్ చేశారు. సకాలంలో స్పందించి మహిళా కార్మికురాలు ప్రాణాలు నిలపగలిగారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ ఎండి బుధవారం హైదరాబాద్ బస్ భవన్ లో డీఎంను సన్మానించారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగులు కవిత, ఎస్టీఐ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది బి.ఆర్.రావు డిపో మేనేజర్ కు అభినందనలు తెలిపారు.

## గడపడగపకు కార్యక్రమం నిలిపివేత

**అమరావతి,ఫిబ్రవరి5:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ప్రణాళికా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పార్టీ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వైకాపా.. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసింది. ఎన్నికలకు ఏడాది ముందు ఈ కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101